ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H/VJ 32

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212· 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123083

సంపుటి 14
సంచిక 204

విజయవాడ, జనవరి 26, 1974 శనివారం

6 పేజీలు
18 పైసలు

రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు
వివాహాది శుభ కార్యములకు, స్కూలు యూనిఫారములకు కావలసిన వస్త్రములకు ఒకసారి విచ్చేయండి.
బలభద్ర రాము కృష్ణయ్య
సున్న సత్యనారాయణమూర్తి & కో.,
మెయిన్ బజార్ : : విజయవాడ—1.
Phone : 76336

కవిరాజ్ M.M. సేన్ & కో, మద్రాసువారిచే తయారు
సేన్ విగార్
పురుషులకు పనికివచ్చు ముఖ్యమైన మందు. పుంసత్వమును వృద్ధిచేసి, నరముల బలహీనతను పోగొట్టును.
A. P. హోల్ డిస్ట్రిబ్యూటర్స్: దేవి ట్రేడర్సు,
పులిపాటివారి వీధి — విజయవాడ—1.

సమస్యల పరిష్కారానికి సమైక్య కృషి

అహ్మదాబాద్‌లో అయిదు ప్రదేశాలలో కాల్పులు

నలుగురి మృతి : మొత్తం గుజరాత్‌లో బంద్

అహ్మదాబాద్, జనవరి 25— అధిక ధరలకు, ఆహారధాన్యాల కొరతకు, నిరసనగా బామపక్షాల మూడవ పేరుకు గుజరాత్ అంతటా "బంద్" జరుగుతూవుండగా పోలీసులు నేడు అహ్మదాబాద్ నగరంలో అయిదు ప్రదేశాలలో సుమారు 12 రౌండు కాల్పులు జరిపారు. నలుగురు మరణించారు.

అహ్మదాబాద్ జిల్లా దెహగామ్ పట్టణంలో పోలీసులు నేటి వుదయం కాల్పులు జరపగా, ఒకరికి గాయాలు తగిలినవి.

దేవా ద్యాంకి షాపూర్ గ్రామంలో నిరసనకారులు ప్రయత్నిస్తూవుండగా నేటి వుదయం పోలీసులు కాల్పులు జరిపారు.

జూనాగఢ్. పెరి, కలూపూర్ ప్రాంతాలలో కూడా కాల్పులు జరిగినవి. ఈసంఘటనలలో నష్టాలు ఎమిటో వెంటనే తెలియరాలేదు. రాయపూర్ జిల్లా వద్ద నేటి మధ్యాహ్నం మరి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఇదివుకకి గాయాలు తగిలినట్లు అధికారపూర్వకంగా తెలిసింది.

మొత్తం 30 బాష్పవాయు షెల్స్ ప్రేల్చారు. 50 మందిని అరెస్టుచేశారు.

నిన్నటి కాల్పులతో మరణించినవారి సంఖ్య ఆరు అయింది.

పెరోవద్ద ప్రదర్శకులు బస్సుపై రాళ్ళు విసిరినందువల్ల పోలీసులు కాల్పులు జరిపారు. ఎవరికి గాయాలు తగిలలేదని పోలీసులు చెప్పారు.

నేడు బస్సుల రాకపోకలు నిలిపివేయడానికి రవాణా సంస్థ నిర్ణయించింది.

నేటి మధ్యాహ్నం షాపూర్ ప్రాంతంలో జరిగిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడని పోలీసులు చెప్పారు.

బొంబాయి, అహ్మదాబాద్ విమాన సర్వీసులు నేడు రద్దుచేశారు.

రైళ్ళు రాకపోకలు మామూలుగానే వున్నట్లు రైలు అధికారులద్వారా తెలుస్తున్నది.

బంద్ సందర్భంగా పెక్కు పట్టణాలలో కర్ఫ్యూ విధించారు. ముందుజాగ్రత్తగా సైన్యాన్ని అప్రమత్తంగా వుంచారు.

పెక్కు ప్రదేశాలలో మిల్లులు మామూలుగా పనిచేస్తున్నట్లు జాతీయ కార్మికులసంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఒన్న కైరా జిలాలోని నాడియాడ్ పట్టణంలో అల్లరిమూకలు 32 దుకాణాలను తగులబెట్టినట్లు. 14 దుకాణాలను దోచుకున్నట్లు తెలుస్తున్నది.

భావనగర్ పట్టణంలోను మరి అయిదు పట్టణాలలో గతరాత్రి ప్రశాంతంగా గడిచింది.

పట్టణాభివృద్ధి సంఘాల బిల్లు

శాసనసభ ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదన

హైదరాబాద్, జనవరి 25— శాసనసభ ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించబడున్న అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ బిల్లు దష్యా, టౌన్ ప్లానింగ్ చట్టాలను నెలకొల్పే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేదు.

నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పూర్వపాలకశాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఇతర పట్టణాలు, అభివృద్ధి చెందగల ప్రాంతాలకుకూడా అభివృద్ధి సంఘాలు వేయడానికి తగిన అవకాశం ప్రస్తుతం ప్రవేశపెట్టనున్న పట్టణాభివృద్ధి సంఘాల బిల్లువలన లభించగలదని స్పష్టం చేశారు.

వ్యక్తిగత, ప్రాంతీయ అభిమానాలను విస్మరించాలని రాష్ట్రపతి శ్రీ గిరి ఉద్బోధ



న్యూఢిల్లీ, జనవరి 25— ప్రజలు వ్యక్తిగత, ప్రాంతీయ అభిమానాలకు అతీతంగా సమైక్యాన్ని, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిన పక్షంలో దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని జయప్రదంగా అధిగమించవచ్చునని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటించారు.

భారత రిపబ్లిక్ 25 వ వార్షికోత్సవం సందర్భంలో ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ, ముందుగా ఊహించని విధంగా అంతర్జాతీయంగా ఏర్పడిన చిక్కులన్నిట్నీ దేశం కనీవిని ఎరుగని ఆర్థిక వత్తిడిని ఎదుర్కొనవలసి వస్తున్నదని అన్నారు.

గతంలో అత్యవసర పరిస్థితులలో దేశం ఏకత్రాటిపై నిలచినదని దేశం ఇప్పుడు కూడా పెద్ద సవాలును ఎదుర్కొంటున్నదని మనం గట్టి కృషిచేసి ఈ చిక్కులను అధిగమించాలని ఆయన కోరారు.

దేశంలో అశాంతి

దేశంలో వివిధ ప్రాంతాలలో అశాంతి వ్రబలడం పట్ల రాష్ట్రపతి ఆందోళన వెలిబుచ్చుతూ దౌర్జన్యకాండ, క్రమశిక్షణా రాహిత్యం సంక్షోభాన్ని ఆహ్వానించడమే కాగలదని అన్నారు.

దుకాణాలను, గిడ్డంగులను లూటీ చేయడం, రవాణా మార్గాలను విచ్ఛిన్నం చేయడం లేదా సమ్మెలు, లాకౌట్లు, బంద్‌లు వివిధ ప్రాంతాలకు అత్యావసర వస్తువుల సరఫరాలను అంతరాయం కలిగించడమేకాక, సమాజంలో పేదలకు మరింత బాధాకరమని రాష్ట్రపతి పేర్కొన్నారు.

లాకౌట్స్, సమ్మెలపై మార్గదర్శియైన ప్రకటించాలని ఆయన తీర్పు విజ్ఞప్తిచేశారు.

ఉత్పత్తిని పెంచాలన్న సంకల్పం లేకుండా కవలం వేతనాలను పెంచినంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ మెరుగుపడదోదని ఆయన అన్నారు.

ఏ ప్రభుత్వంకూడా విచ్చిన్నకర పద్ధతులను సహించబోదని ఆయన స్పష్టం చేశారు.

తమ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు రక్షణ కలదన్న పూర్తి విశ్వాసాన్ని ప్రజలలో కల్పించడం ప్రభుత్వం ప్రధాన కర్తవ్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ధరల పెరుగుదల

ధరల పెరుగుదల పట్ల శ్రీ గిరి ఆందోళన వెలిబుచ్చారు. అన్ని రాష్ట్రాలలో ధాన్య సేకరణ, పంపిణీ వ్యవస్థ సమర్థంగా వుండాలని శ్రీ గిరి కోరారు.

వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడేవారిని శిక్షించాలని కూడా ఆయన కోరారు.

ఉద్యోగుల సస్పెన్షన్ ఉత్తర్వుల రద్దు

ఎల్. ఐ. సి. ఛైర్మన్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 25— ఉద్యోగులకు అందచేసినసస్పెన్షన్ ఉత్తర్వులనుఉపసంహరించుకుంటామని దౌర్జన్యానికి పాల్పడిన వారిపై నేరారోపణలను రద్దుచేసుకుంటామని ఎల్.ఐ.సి చెయిర్మన్ శ్రీ కె.ఆర్. పురి చెప్పారు.

ఉద్యోగులకు, యాజమాన్యానికి మధ్య కుదిరిన ఒప్పందం సంస్థ చక్కగా సమర్థవంతంగా పనిచేయడానికి, అభివృద్ధి, లాభార్జనకు తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

రేపటి నుంచి జనవరి 28 వరకు బొంబాయిలో సమావేశాలు జరగగలవని ఆయన విలేకరులతో చెప్పారు.

వేతనాల హెచ్చింపుకు ఆదుకోట లోపు మాత్రమే వ్యయం చేయాలన్న వైఖరిలో ఈ ఒప్పందంవల్ల మార్పు ఏమీ లేదని ఆయన అన్నారు.

టిటోకు నెహ్రూ అవార్డు

రాష్ట్రపతి శ్రీ గిరిచే ప్రదానం

న్యూఢిల్లీ, జనవరి 25— అంతర్జాతీయ అవగాహన పెంపొందించడంలో కృషిచేసినందుకు ఇచ్చే "జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు"ను రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడు ఇక్కడి ఒక ప్రత్యేక ఉత్సవంలో యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటోకు అందజేశారు.

జవహర్‌లాల్ నెహ్రూ మిత్రుడైన టిటో, తనకు లభించిన లక్షి రూపాయల చెక్కును సుహృద్భావ వైఖరికి చిహ్నంగా తిరిగి నెహ్రూ స్మారకనిధికి బహూకరించారు.

రాష్ట్రపతి ఈ చెక్కును తిరిగి తీసుకుని ప్రధాని ఇందిరా గాంధీకి అందజేశారు.

ఈ అవార్డు ప్రదానోత్సవాన్ని పలువురు క్యాబినెట్ మంత్రులు, లోకసభ సభ్యులు, దౌత్యాధికారులతో సహా అసంఖ్యాక ప్రేక్షకులు తిలకించారు.

ఈ సందర్భంగా సన్మాన పత్రాన్ని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ చదివారు "టిటోను గౌరవించడంద్వారా మనం మానవులోని ఉత్తమత్వాన్ని సత్కరిస్తున్నాం" అని ఈ పత్రంలో పేర్కొన్నారు.

తన మిత్రుని పేరుమీదుగా తనకు లభించిన ఈ అవార్డు, ఈ అపూర్వ గౌరవం తన హృదయాన్ని పులకింపచేసిందని టిటో ఒక సమాధానంలో వివరించారు.

తొమ్మిదిమంది ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికార్లకు అవార్డులు

న్యూఢిల్లీ, జనవరి 25— ప్రతిభావంతమైన సేవచేసినందుకు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో కేరళనుంచి ఎనిమిది మహిళా హెడ్‌కానిస్టేబుల్‌తో సహా మొత్తం 200 మంది పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకం లభించింది.

అవార్డు పొందినవారిలో ఎనుగురు పోలీసు కానిస్టేబుల్స్. తొమ్మిదిగురు హెడ్ కానిస్టేబుల్స్ వున్నారు. కేరళనుంచి హెడ్ కానిస్టేబుల్ శ్రీమతి చుప్పుమ్మళ్ ఉమ యమ్మళ్ ప్రెసిడెంట్ పతకం పొందింది. పోలీసు శాఖలో పనిచేస్తూ నిరుపమానమైన కృషిచేసి అవార్డు పొందిన మొదటి మహిళ ఈమే.

ఆంధ్రప్రదేశ్ నుంచి అవార్డు పొందిన తొమ్మిదిమంది పోలీసు అధికారులు వీరు శ్రీ కోటిరెడ్డి రామచంద్రా రెడ్డి, పోలీసు డిప్యూటీ కమిషనర్. శ్రీ శేళ్ళ రామయ్య, పోలీసు డిప్యూటీ మూవరింగ్ కాండెంట్. శ్రీ పుప్పల కృష్ణారావు, పోలీసు ఇన్‌స్పెక్టర్. శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ అహమ్మద్, పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ అండిగ శివనాగయ్య, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్. శ్రీ విన్నకోట వెంకటరంగారావు, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, శ్రీ కె రాజయ్య, పోలీసు కానిస్టేబుల్ శ్రీ మహమ్మద్ జఫీర్, పోలీసు కానిస్టేబుల్ శ్రీ పెయ్యల వెంకటసుబ్బారావు, పోలీసు ఆక్సియేటింగ్ ఇన్‌స్పెక్టర్.

లోకంతీరు

"మన రాష్ట్రంలో అవినీతిని ఎరువులు వేసి బాగా పెంచారండీ, ఇప్పుడు పొమ్మంటే పోతుందా?"

ఎరువుల పంపిణీ పద్ధతిపై సమగ్రమైన పరిశీలన

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 25— రాష్ట్రంలో ఎరువుల పంపిణీ విధానం గురించి పరిశీలించేందుకు నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి ఇప్పుడున్న విధానాన్ని మెరుగుపరచేందుకు అవసరమైన మార్పులు సూచించేందుకు రేపు సమావేశం కానున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన సభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని, ఒక ప్రకటన చేస్తూ, శూన్యవేళం పలితం వెలువడే వరకు దేనివుండవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, రాష్ట్రంలో ఎరువుల పంపిణీ ఒకేపద్ధతిలో కొనసాగడం లేదని, ప్రభుత్వం ప్రస్తుత విధానంపట్ల సంతృప్తితో లేదని అంగీకరించారు.

శ్రీ డి. వెంకటేశం అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానంచెబుతూ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు, రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్‌లకు ప్రస్తుతం నైట్రోజన్ ఎరువులు కేటాయిస్తున్నారని, వాటి అవసరాలకుపోగా, మిగతాది వ్యవసాయ శాఖ డిపోల ద్వారా పంపిణీ జరుగుతున్నదని చెప్పారు.

కుటుంబ కమతాల పరిమితి చట్టం జామతోటలకు వర్తింపు

కేంద్రం సూచనల మేరకు త్వరలో సవరణ బిల్లు ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25— కుటుంబ కమతాల పరిమితి చట్టం క్రిందకు ఆ చట్టానికి ఒక సవరణ చేయడం ద్వారా జామతోటలు కూడా చేర్చుతున్నారు. ఆ బిల్లును వచ్చే వారం లెజిస్లేచర్‌లో ప్రతిపాదిస్తారని ఉన్నతాధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కొబ్బరి తోటలపై విధించిన పరిమితిని యిప్పుడు ప్రవేశపెట్టదలచుకున్న సవరణ బిల్లు ద్వారా 30 ఎకరాల నుంచి 27 ఎకరాలకు తగ్గిస్తారు.

జామతోటలపై పరిమితి 27 ఎకరాలుగా నిర్ణయిస్తారు.

ఈ సవరణ బిల్లు ద్వారా ప్రయివేట్ గొట్టపు బావులద్వారా రెండు పంటలు పండించే మాగాణి భూములకు, అసలు చట్టంలో ఎ. బి. సి. డి. లక్రింద వర్గీకరణ ప్రకారం నిర్ణయించిన పరిమితిగాక 18 ఎకరాలుగా పరిమితి నిర్ణయించాలని తలపెట్టారు.

1972 లో ఆమోదించిన అసలు చట్టంలో ఈ మార్పులు కొంతమంది కాంగ్రెసు లెజిస్లేటర్లు, ఇతరులు చేసిన విమర్శ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం యిచ్చిన సలహా నమసరించి ప్రవేశ పెడుతున్నారు.

ప్రభుత్వం తీసుకురా సంకల్పించిన సవరణ ఎమిటంటే, దేవాదాయ, ధర్మాదాయ, విద్యాసంస్థల క్రింద వున్న భూముల మినహాయింపు విషయం. అసలు చట్టం ప్రకటించిన తేదీ నాటికి వున్న సంస్థలకు మాత్రమే ఈ చట్టం వర్తిస్తుంది తదుపరి వాటి ఎర్పాటుచేసిన సంస్థలకు వర్తించకుండా ఇప్పుడు సవరణ తీసుకురా సంకల్పించారు.

రాష్ట్ర కుటుంబ కమతాల పరిమితి

(మిగతా 2వ పేజీలో)

ఇన్‌స్పెక్టర్ జనరల్ నడిగూడెం సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25 — ఇటీవల పట్టపగలు ట్యాంకులో దొరకడిన ఎడుగురు నక్సలైట్లను పట్టుకున్న గ్రామం నడిగూడెంను ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబుల్ సలాంఖాన్ మొన్న సందర్శించి, గ్రామప్రజల రక్షణకు ఔట్‌పోస్టును నెలకొల్పారు.

ఆ గ్రామాభివృద్ధికి జిల్లా అధికారులు లిస్ట్ ఇరిగేషన్ పథకాలు, రోడ్ల నిర్మాణం, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

గ్రామస్థుల ధైర్య సాహసాలకు మెచ్చి, ముఖ్యమంత్రి ఐది వేల రూపాయలు బహూకరించిన విషయం పాఠకులకు విదితమే.

అన్నిబట్టల్లో సమృద్ధులైన పిజంట్లు కావాలి!
ఉగాది విడుదల
పాలవెల్లి
సచిత్రపిల్లల కథలమాసపత్రిక
64 పేజీలు * ఒకరూపాయి
సంపాదకుడు గిరిజ శ్రీభగవాన్
వివరాలకు: పాలవెల్లి, పిల్లలమాసపత్రిక, విజయవాడ 520011.

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారశింహలేహ్యం (రిజిష్టర్డు బ్రేండ్‌మార్కు)
పాలామృతం, సహదేవామృతం, రజితము, కుంకుమపువ్వు మొ॥ అనేక వస్తు సముదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది.
220 గ్రా. డబ్బా రు. 5—50. పోస్టేజీ అదనము
పి.శి.ఏ. అండ్ కో. పరిదేవి, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాట్లాగు. వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును.

నిర్యాణము

కోట వెంకటేశ్వర్లు

(టుబాకోగ్రోయర్ & కంట్రాక్టర్)
తెనాలి

పూజ్యులైన కోట వెంకటేశ్వర్లు గారు ది. 22-1-74 తేదీన తెనాలిలో స్వర్గస్థులైరి. ది. 5-2-74 తేదీన పెద్దకర్మ ఖమ్మం జిల్లా బూర్గంపాడు తాలూకా పేరేకపల్లి గ్రామములో వారిస్వగృహమందు జరుగును గాన తెలియజేయటమైనది.

జననం : 20-7-1930
మరణం : 22-1-1974

ఇట్లు,
భార్య : కోట ధనలక్ష్మి.
కుమార్తె: కోట రమేష్‌బాబు,
కుమార్తెలు : సీతారత్నం, శివకుమారి, శ్రీదేవి, శ్రీపల్లి, నాగిని
అల్లుళ్ళు: కన్నెగంటి కృష్ణకుమార్, మన్నె రామచంద్రరావు

మిల్లులు కొనుగోలుచేసే చెరకుపై పన్ను హెచ్చింపు

—బిల్లుకు శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25— చక్కెర కర్మాగారాలు, ఇండియన్ యూనియన్లు కొనుగోలుచేసే చెరకుపై పన్నును మెట్రిక్ టన్నుకు ఐదు రూపాయలు పెంచడానికి అధికారం ఇచ్చే బిల్లును నేడు శాసనసభ ఆమోదించింది.

అయిదవ ప్రణాళికా కాలంలో అదనపు వనరుల సేకరణకు వీలుగా ఈ పన్ను హెచ్చించినట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి బిల్లును ప్రతిపాదిస్తూ వివరించారు.

ప్రస్తుతం చక్కెర కర్మాగారాలు కొనుగోలుచేసే చెరకుపై టన్ను అయిదు రూపాయలు వుండగా, ఇండియన్ యూనియన్లు కొనుగోలుచేసే చెరకుపై పన్ను మూడున్నర రూపాయలు వున్నది.

పన్నును హెచ్చిస్తూ రాష్ట్ర గవర్నర్ జనవరి అయిదవ తేదీన ఆర్డినెన్సు అరి నెన్సు స్థానంలో ఈ బిల్లును ప్రతిపాదించారు.

ఈ పన్ను హెచ్చింపువల్ల రైతులపై పరోక్షంగా భారం పడుతుందని, ఈ భారం పడకుండా ప్రభుత్వం బాధ్యతవహించవలసి వుంటుందని పలువురు ప్రతిపక్ష సభ్యులు సూచించారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు పలువురు పాల్గొన్నారు.

గంగులు సస్పెన్షన్

మాధవరెడ్డి కమిషన్ నివేదికపై ప్రభుత్వం చర్య

హైదరాబాద్, జనవరి 25— కడచిన మార్చిలో కడపలో పోలీసు కాల్పులకు బాధ్యులైన కొంతమంది ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు నే డిక్కడి తెలియవచ్చింది.

సస్పెండ్ అయిన ఉద్యోగులలో డి.ఎస్.పి. హోదాలో వున్న ఇద్దరు సి. ఆర్. పి. వుద్యోగులు. అప్పుడు మేజిస్ట్రేటుగా వ్యవహరించిన రెవిన్యూ ఆఫీసర్ శ్రీ గంగులు వున్నారు.

ఈ కాల్పుల గురించి విచారణ జరిపిన ఇనీస్ మాధవరెడ్డి కమిషన్ నివేదిక ప్రాతిపదికగా ప్రభుత్వం ఈ నిర్ణయం తైకొన్నట్లు తెలుస్తున్నది.

ఈ కమిషన్ నివేదికను జనవరి 31 తేదీ లోపుగా అసెంబ్లీకి సమర్పించగలరని తెలుస్తున్నది.

మంత్రికి నిర్వచనం!

హైదరాబాద్, జనవరి 25— మంత్రి అంటే ఎమిటి?

నేడు శాసనసభలో శ్రీ సి. వి. కె. రావు యిచ్చిన నిర్వచనం యిది:

మంత్రి అంటే—బంగాళాపుండడం, కారు వుండడం, అందరిని సతాయించడం.

సెలవు
"రిపబ్లిక్ దినోత్సవం" సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' కార్యాలయానికి జనవరి 26వ తేదీ శనివారం సెలవు కనుక 27వ తేదీ ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 28వ తేదీ సోమవారం.
మేనేజర్, "ఆంధ్రజ్యోతి"

అఖిలాంధ్ర ప్రజానీకానికి అభినందన చందనలు
శ్రీధర్ కంబైన్స్

దర్శక నిర్మాత: గిరిబాబు
సంగీతం: రమేష్‌నాయుడు
తండ్రి పాత్రధారి: రఘురామ ఫిలిమ్సు లనీ తారకరామ తారకరామ నవభారత ఫిలిమ్సు
సెట్టింగ్ నీడిమ్

1974 జనవరి 26 శనివారం	1974 జనవరి 27 ఆదివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శు॥ తదియ రా॥ 8-45 శతభిషః రా॥ 11-16 వర్జ్యం: ఉ॥ 6-54 వరకు తె॥ 6-01 నుంచి	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి: రా॥ 9-38 పూర్వాభాద్ర.రా॥ 12-37 వర్జ్యం: ఉ॥ 7-42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

వివాద పరిష్కారం

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పెక్కు సమ్మెలలో, లాకౌట్లలో ఒకదాని విరమణ జరిగింది. అది ఎల్. ఐ. సి లో ఆరు డివిజన్‌లకు సంబంధించినట్టిది. పదహారు రోజులుగా ఈ డివిజన్‌లలో అమలులో వున్న లాకౌట్‌ను ఉద్యోగుల సంఘాలతో కుదిరిన ఒప్పందం ఫలితంగా మేనేజ్‌మెంట్ ఎత్తివేసింది.

జీతభత్యాల విషయంలో మేనేజ్‌మెంట్ ఇవ్వజూపినదానికి, ఉద్యోగుల సంఘాలు కోరుతున్నదానికి వున్న తేడాను పురస్కరించుకుని ఎల్. ఐ సి లో వివాదం ఏర్పడింది. ఇది ఆందోళనకు దారితీయవలసినంత పెద్ద తేడా కాదు, చాలా స్వల్పమైన తేడా.

దీనిపై ఒప్పందం వివరాలలోనికి ఇప్పుడు పోనవసరం లేదుగాని, మేనేజ్‌మెంట్ లాకౌట్ ప్రకటించడానికి ప్రధాన కారణం ఉద్యోగులలో క్రమశిక్షణ రాహిత్యంవల్ల ఏర్పడిన పరిస్థితి. క్రమశిక్షణ లేనిదే ఏ సంస్థ, ఏ పరిశ్రమ పనిచేయలేదు. సంస్థలు, పరిశ్రమలే కాదు, క్రమశిక్షణ లేనిదే దేశానికే భవిష్యత్తు లేదు. ఒక జాతిగా మనకు క్రమశిక్షణ మొదటి నుంచి లోపించింది. ఇటీవలి సంవత్సరాలలో ఈ లోపం మరింత ఎక్కువైంది.

దేశంలో ఈనాడు ఒక విషాదకర పరిస్థితి కనబడుతున్నది. ఏ వర్గానికి ఆ వర్గం స్వలాభం కోసం మాత్రమే ఆందోళనచేస్తున్నది. మొత్తం జాతి శ్రేయస్సు ఏ వర్గానికి పట్టడం లేదు. బాధ్యతలపట్ల కంటె హక్కుల సాధనపట్ల, సమర్థతను పెంపొందించడం పైకంటె స్వలాభ సాధనపట్ల దృష్టి కేంద్రీకరించబడుతున్నది. కడచిన రెండున్నర దశాబ్దాలలో మనం సాధించవలసినంత అభివృద్ధిని సాధించలేకపోవడానికి ఇదే కారణం.

నూటికి నలభై వంతుల మంది కటిక పేదరికంలో నికృష్ట జీవనం గడుపుతున్న దేశం మనది. వారికి ఒక కనీసపు జీవన స్థాయిని ప్రసాదించడానికి ప్రప్రథమంగా కృషి జరగవలసి వున్నది. ఇందుకు మిగిలినవర్గాలు ఎంతో కొంత త్యాగం చేయవలసి వున్నది. కాగా, ప్రస్తుతం ఇందుకు భిన్నరీగా జరగడం విచారకరం. యూనియన్లుగా సుసంఘటితమైన వర్గాలవారు తమ జీవన స్థాయిని పెంపొందించుకొనడానికి మాత్రమే ఆందోళనలు జరిపి, కోర్కెలను సాధించుకొనడం పరిపాటి అయింది. సాంఘిక వ్యత్యాసాలు పెరిగిపోవడానికి ఇదొక కారణం. అందువల్లనే, దేశంలో పెక్కు మందికంటె మెరుగైన పరిస్థితులలో వున్న, కొన్ని వర్గాలవారు— ఎయిర్‌లైన్స్, ఎల్. ఐ సి వంటి వాటిలో—తమ సంస్థలకు, మొత్తం దేశానికి హానికలిగే విధంగా హెచ్చు జీతభత్యాల కోసం, లేదా సౌకర్యాలకోసం ఆందోళనచేయడాన్ని హర్షించడం కష్టమవుతున్నది.

రాష్ట్రాభివృద్ధికి సమైక్య కృషి

ప్రజలకు, లెజిస్లేటర్లకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సలహా

హైదరాబాద్. జనవరి 25— రాష్ట్ర సమైక్యతను కొనసాగించడానికోసం రాష్ట్ర పురోభివృద్ధికోసం కూడా ప్రజలు, లెజిస్లేటర్లు సమైక్యంగా కృషిచేయాలని కేంద్ర మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విన్న ఇక్కడ ఇచ్చారు.

కేంద్రమంత్రిగా నియమితులైన తర్వాత మొదటిసారిగా నగరానికి వచ్చిన సందర్భంలో తనకు ఆతిథ్యం సంఘం చేసిన సన్మానసభలో శ్రీ రెడ్డి ప్రసంగించారు

గత సంవత్సరాలలో తాము పోగొట్టుకున్న విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజలు ఇప్పుడు తిరిగి పొందుతున్నారని రాష్ట్రాన్ని స్థిరంగా వుంచవలసిన బాధ్యత అందరిపైన వుందని శ్రీ రెడ్డి ఇచ్చాడించారు.

రాష్ట్ర జనపనార కార్మికుల సమ్మె వాయిదా

హైదరాబాద్ జనవరి 25— రాష్ట్రంలోని ఏడు జనపనార పరిశ్రమలకు చెందిన 14 వేల మంది కార్మికులు నేటి నుంచి తలపెట్టిన సమ్మెను రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాస్ హామీ దృష్ట్యా వాయిదా వేసుకున్నారు.

ఈ విషయాన్ని కార్మిక నాయకులు శ్రీ టి వి. కె పురుషోత్తం, శ్రీ పి సాంబశివరావులు విన్న ప్రకటిస్తూ. ఫిబ్రవరి నాలుగవ తేదీన విశాఖపట్నంలో జనపనార కార్మికులు, యాజమాన్యం ప్రతినిధుల సమావేశాన్ని మంత్రి ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

కొత్తగా మూడు గ్రామీణ పారిశ్రామిక పథకాలు

-అయిదవ ప్రణాళికలో రాష్ట్రానికి కేటాయింపు

హైదరాబాద్, జనవరి 25— అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కడప, ఖమ్మం, శ్రీకాకుళంలో మూడు కొత్త గ్రామీణ పారిశ్రామిక పథకాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించినట్టు నేడు శాసనసభలో పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ విధమైన గ్రామీణ పారిశ్రామిక పథకాలు 1962 లో గుంటూరు, నల్గొండ, అనంతపూర్‌లలోను, 1971-72 లో కరీంనగర్‌లోను ఇంతకుముందు మంజూరు అయ్యాయి.

గ్రామీణ ప్రాంతాలలో విరుద్యోగిత సమస్య పరిష్కారానికి వ్యవసాయం ప్రాతిపదికగా కలిగిన వాటితోసహా అన్ని రకాల పరిశ్రమలను పెంపొందించడమే ఈ పథకాల లక్ష్యమని శ్రీ జనారెడ్డి వివరించారు

నెల్లూరు డ్రై బ్యాటరీ ఫ్యాక్టరీ

నెల్లూరులో నెలకొల్పిన డ్రై బ్యాటరీ ఫ్యాక్టరీలు1973డి సెంబరులో ఉత్పత్తిప్రారంభించిందని శ్రీ జనారెడ్డి మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు ఒక జపాన్ కంపెనీ సహకారంతో ఈ ఫ్యాక్టరీ నెలకొల్పబడింది. రెండుకోట్ల పెట్టుబడితో 1973 లో నిర్మాణం పూర్తిఅయిందని ఆయన వివరించారు.

ఈ ఫ్యాక్టరీ సాలుసరిగ 60 కోట్ల బ్యాటరీలను ఉత్పత్తిచేస్తుందని. వాటిలో వందల మందికి ఉపాధి లభిస్తుందని ఆయన పెర్కొన్నారు.

(1 వ పేజీ తరువాయి)

పటాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చడానికి పార్లమెంటుకు అధికారం యిచ్చే ఒక బిల్లును కూడా లెజిస్లేచర్‌లో ప్రతిపాదిస్తారు.

ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే బడ్జెట్టు సమావేశం సమయంలో పార్లమెంటు ఆ విధంగా చేస్తుందని భావిస్తున్నారు

యాజమాన్యం భూములలో భూమిలేని పేదరైతులు ఇప్పటివరకున్న స్థలాలపై హక్కును రక్షించే సమస్య ప్రభుత్వ పరిశీలనలో వుంది.

అటువంటి రైతులను అటువంటి స్థలాల నుంచి ఖాళీచేయించకుండా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఒక బిల్లు ప్రవేశపెట సంకల్పించింది భూమి యజమానికి శిస్తుపై నిర్ణీతమైన కొన్ని రెట్లు నష్టపరిహారం చెల్లించి. అటువంటి భూములపై యాజమాన్యం హక్కును వారికి కలిగించే అవకాశం ఆ బిల్లులో కల్పించారు. ఈ శాసనం అమలులోకి వచ్చేలోగా, ఆభూములనుంచి ఖాళీ చేయించకుండా రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకుంటారు.

అటువంటి రక్షణ. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) కౌలు, వ్యవసాయ భూములపట్టం (1950) లోని 21 వ సెక్షన్ నిబంధనలద్వారా భూమిలేని రైతులకు కల్పించడం జరిగింది.

మంత్రులను ఇబ్బంది పెట్టే సభాపతి ప్రశ్నలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25— శాసనసభలో ప్రతిపక్ష సభ్యులువేసే ప్రశ్నలేకాకుండా. కొన్ని సందర్భాలలో సభాపతి శ్రీ రంగారెడ్డి వేసే ప్రశ్నలుకూడా మంత్రులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి

ఈఅభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వెంగళరావుగారే నేడు సభలో వెల్లడించారు.

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎన్నికల వాయిదా సభ్యమేనా అన్న విషయమై చిరుమాంద జరిగింది.

"జరిగింది తప్పుఅని ఒప్పుకుంటే సరిపోతుంది కదా. తికమక సమాధానాలు దేనికి" అని ప్రతిపక్ష నాయకులు శ్రీ వేమనపల్లి శ్రీకృష్ణ ప్రశ్నించారు

"తప్పే. ఒప్పే జరిగిపోయింది. మళ్ళీ ఎన్నికలు జరిపిస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు

ఇంతకు 1972 లో ఎన్నికలు వాయిదా వేయించిన మంత్రి ఎవరు ఆయన (అంటె మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు) వున్నారా, లేక వేరే వున్నారా అని సభాపతి చాలా ఆసక్తికరంగా ప్రశ్నించడంలో ప్రభుత్వ ఎత్తిన ఇబ్బందిలో పడింది.

దాంతో ముఖ్యమంత్రి లేచి. "అధ్యక్షా! తమ ప్రశ్నలతో చాలా ఇబ్బంది పడ్తోంది" అని తమాషాచేశారు.

(1972 లో కూడా శ్రీ బత్తిన సుబ్బారావు సహకార మంత్రిగా వున్నారు)

రైలు పేలి బస్సు ప్రమాదం : 50 మంది దుర్మరణం

తైపే. జనవరి 25— చైనా ఉగాది విహారులను తీసికొని వెడుతున్న ఒక బస్సు పిన్న నదిలో పడిపోగా కనీసం 50 మంది దుర్మరణం చెందినట్టు నేడు అధికారులు తెలియచేశారు.

తైపే చరిత్రలో ఇంత ఘోర ప్రమాదం ఇటీవల కెన్నడు జరగలేదని పోలీసులు చెబుతున్నారు.

రాష్ట్ర శాసనసభ కార్యక్రమాలు

ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25— ఫిబ్రవరి రెండవ తేదీన వాయిదా పడడానికి ముందు పద్దుల్ని ఎత్తకం గురించి రెండు రోజుల పాటు శాసనసభలో చర్చ జరుగుతుంది.

18 వ తేదీన ప్రారంభమైన శాసనసభ వచ్చే వారం నిర్వహించనున్న కార్యక్రమం గురించి. పథ కార్యక్రమ నిర్వాహణ సంఘం నిర్ణయాలు నేడు సభానాయకుడు శ్రీ వెంగళరావు సభలో ప్రకటించారు

ఈ కార్యక్రమం ప్రచారం ఎల్లుండి నుంచి ఉగాసాంతంవరకు ప్రభుత్వ చిత్తశుద్ధులను సభ చర్చిస్తుంది

ఫిబ్రవరి ఒకటి, రెండవ తేదీన రాజ్యాంగం 32 వ సవరణ. పట్నోత్ర పథకం గురించి చర్చిస్తుంది

దక్షిణాది విడి కార్మికుల పదన్ను జనవరి 21 27 వ తేదీలలో తెల్లిచేరిలో జరగనున్నట్టు కన్ననూర్ వార్త.

జీవిత భీమా సంస్థలో వివాదం పరిష్కారం

ఆరు డివిజన్లలో లాకౌట్ ఎత్తివేత

న్యూఢిల్లీ. జనవరి 24— జీవిత భీమా సంస్థలో పేరుకు వివాదంపై నేటి రాత్రి ఎరి పరిష్కారం కుదిరింది

ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత యాజమాన్యం ఆరు డివిజన్లలో 16 రోజుల లాకౌట్‌ను ఎత్తివేసింది

క్రమశిక్షణకు సంబంధించిన కేసులు మినహా. ఉద్యోగులపై పెండింగ్ ఉన్న అన్నింటినీ ఉపసంహరించడం జరిగింది క్రమశిక్షణ సంబంధమైన కేసులను ప్రత్యేకంగా పరిశీలిస్తారని ప్రకటించారు.

లాకౌట్ అమలు జరిపిన ఆరు డివిజన్‌లలోని ఉద్యోగులకు. సమ్మెచేసిన ఉద్యోగులకు సంబంధించిన వేతనాలను వచ్చే ఫిబ్రవరి జీతం నుంచి ఆరు వాయిదాలలో మినహాయిస్తారు.

బెలూన్ కొత్త రికార్డు

భోపాల్ జనవరి 25— నేడిగారి బెలూన్‌లో ఆకాశంలోనికి ఎగరడంలో ఇంతకు బ్రిటిష్ బృందాలు జరిపిన ప్రయత్నంలో ప్రపంచ రికార్డును అధిగమించారు.

నేటిఉదయం ప్రయోగించిన ఈ బెలూన్ 43,500 అడుగులు ఎత్తుకు ఎగిరింది.

ఈ బెలూన్‌కు నాట్. పెలిక్స్ సారథ్యం వహించారు.

36 వేల అడుగుల ఎత్తుకు ఎగరడం మాత్రమే లోగడ రికార్డు.

అహ్మదాబాద్, నాడియాడ్ పట్టణాలలో కాల్పులు: ఎస్.ఐ.తో సహా 4 గురిమృతి

అహ్మదాబాద్, జనవరి 24— అహ్మదాబాద్, నాడియాడ్ పట్టణాలలో నేడు జరిగిన కాల్పులలో ఇద్దరు పోలీసు అధికారులు. ముగురుపౌరులు చనిపోయారు. ఈ ఘటన దరియాపూర్ ప్రాంతంలో జరిగింది చనిపోయిన సబ్ ఇన్‌స్పెక్టరు కుటుంబానికి ఎదివేలు, పోలీసు కానిస్టేబుల్ కుటుంబానికి ఏడున్నర వేలు ప్రభుత్వం మంజూరు చేసింది.

ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయి. దరియాపూర్ ప్రాంతంలో రైఫిల్ లాక్కునేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై ఒక పోలీసు కాల్పులు జరపగా అతడు చనిపోయాడు.

నాడియాడ్‌లో రెండు చోట దౌర్జన్యపూరితులైన జనం లూటీలు. గృహదహనాలకు పాల్పడగా. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు చనిపోయారు ట్రాఫిక్ పోలీసుకు. మరొకరికి గాయాలు తగిలాయి. పెక్కు దుకాణాలకు దుండగులు నిప్పుపెట్టారు

అహ్మదాబాద్‌లో విద్యార్థులు నేడు కూడా బస్సులను బలవంతంగా ఆపివేసే కార్యక్రమాలు చేపట్టారు. నేటి మధ్యాహ్నం వరకు వారు ఎది బస్సులను తమ అదుపులో వుంచుకున్నారు. రాష్ట్ర విసురుతున్న విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

సూరత్‌లో మాత్రం నేడు ప్రశాంతంగా వుంది

పలు పట్టణాలలో కర్ఫ్యూ

ఇది ఇలా వుండగా రాష్ట్రంలోని పెక్కు పట్టణాలలో "గుజరాత్ బంద్" నందర్భంగా నేటి రాత్రినుంచి శనివారం ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు.

ముందుజాగ్రత్త చర్యగా నేడు అంతరంగిక భద్రతా చట్టం క్రింద పెక్కుమందిని అరెస్టు చేశారు. అందులో 14 కమిటీ కన్వీనర్ శ్రీ జి. పై. ఎఫ్.ఎల్. ఒక గుజరాతీ ఎత్తిక సంపాదకుడు శ్రీ రమణ్‌లాల్ షేథ్ "నవనిర్మాణయువక సమితి" నాయకులు. అరెస్టయిన వారిలో వున్నారు.

సంక్షేమ హాస్టల్స్‌లో అభ్యర్థుల సంఖ్య

ముఖ్యమంత్రి, శ్రీ భాట్టం విరుద్ధ ప్రకటనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22— ప్రభుత్వం నిర్వహిస్తున్న సాంఘిక, సంక్షేమ హాస్టళ్ళలో సీట్ల సంఖ్యపై నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పరస్పర విరుద్ధమైన వివరాలను చెప్పారు

హాస్టళ్ళలో ఎస్సీ, ఎస్టీ, బి.సి. సీట్ల సంఖ్యపై సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి 43 వేల సీట్లను 21 వేలకు తగ్గించినట్టు తెలిపారు.

జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధుల సిఫారసల దృష్ట్యా అదనంగా కొత్త అడ్మిషన్లకు వసతిని మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు అడ్మిషన్ల విషయంలో ఇంకా వత్తిడి వస్తున్నదని. అయితే ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఇంతవరకు ఏమి చేయలేకపోయామని ఆయన అన్నారు.

తాను జరిపిన పర్యటనలలో జిల్లా కలెక్టర్లు చేసిన విజ్ఞప్తుల దృష్ట్యా. మరి బదు వేల మందికి వసతిని మంజూరు చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. గవర్నరు ప్రసంగంపై కృతజ్ఞతలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన పై వివరాలు అందజేశారు

'కొందరు దొంగలు పేద విద్యార్థుల పేరుతో, ఆంధ్ర శరణార్థులు పేరుతో ప్రభుత్వ డబ్బు కాజేసి జేబులో వేసుకున్నారు ఇన్నాళ్ళు తూర్పుగోదావరిజిల్లాలో 100 మంది. పశ్చిమ గోదావరి జిల్లాలో కనీసం 100 మంది ఇలాంటి మోసగాళ్ళు వున్నారు వాళ్ళ ఆటలిక సాగవు అని ముఖ్యమంత్రి అన్నారు

శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి శ్రీ భాట్టం జవాబిస్తూ. గత ఏడాది 43 వేల మంది బోర్డర్లు వుండగా, ఈ ఏడాది 21వేలమంది మాత్రమే హాస్టళ్ళలో చేరారని తెలియజేశారు విడుగక మరియొకడు వేల మంది కొత్త అభ్యర్థులను చేర్చుకున్నట్టు ఆయన చెప్పారు

హాస్టళ్ళలో పెక్కు ఖాళీలున్నప్పటికీ చేర్చుకోవడం లేదని శ్రీ వేమనపల్లి శ్రీకృష్ణ మరికొందరు చేసిన ఆరోపణపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ, తాను ఇటీవల కృష్ణా గుంటూరు జిల్లాలలో పర్యటించినపుడు. హాస్టళ్ళలో అడ్మిషన్లకు పత్రికి ఎక్కువగా వుందని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారన్నారు. ఈ సమస్యను తాను పరిశీలింతగలనన్నారు.

తన నియోజకవర్గంలోని ఒక గ్రామంలో కనీససంఖ్య లేక హాస్టల్‌ను మూసివేసినట్టు స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి చెప్పారు.

హాస్టళ్ళలో ఖాళీలుండే పక్షంలో అర్హులను మెనుకబడిన అభ్యర్థులను చేర్చుకోవడంద్వారా ఖాళీలను పూర్తిచేయాలని శ్రీ డి. వెంకటేశం సూచించారు

ఈ సూచనను ముఖ్యమంత్రి అంగీకరించలేదు

కడప పోలీసు కాల్పులపై నివేదిక-ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్. జనవరి 24— 1973 మార్చిలో ఆంధ్రోద్యమం సందర్భంగా కడపలో జరిగిన పోలీసుకాల్పులపై న్యాయ విచారణ జరిపిన జస్టిస్ కొండా చూడపరెడ్డి కమిషన్ నివేదిక. దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలను రెండు మూడు రోజులలో సభ ముందుంచనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు అసెంబ్లీలో చెప్పారు.

ప్రాజెక్టుల పని పూర్తికి కృషి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25 — గవర్నరు ప్రసంగంపై అసెంబ్లీలో జరిగిన చర్చకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సమాధానాన్ని విన్నవెంటనే కొంత ప్రచురితమైన ఆయన ప్రసంగంలోని మరికొన్ని వివరాలు ఈ దిగువ యిస్తున్నాము:

నాగార్జున సాగర్

నాగార్జునసాగర్‌పై ఇప్పటికి 197 కోట్లు ఖర్చుపెట్టారు. అయిదవ ప్రణాళికలో పూర్తి చేసుకోవలంటే 63 కోట్లు కావాలన్నారు ఇప్పుడు మళ్ళీ ధరలు పెరిగడంవల్ల ఈ మొత్తం కేటాయింపు 83కోట్లకు పెంచితే తప్ప అది పూర్తికాదంటున్నారు

ఎమైనా ఇప్పటికి ఎన్నికోట్లు ఖర్చుచేసి, డబ్బులేక కాలువల పని అపుచేయడంవల్ల కేవలం 10 లక్షల ఎకరాలు మాత్రమే సాగుదల అవుతున్నది. కాలువల నిర్మాణం జరిగితే మరొక 15 లక్షల ఎకరాల భూమి తక్షణం సాగులకి వస్తుంది

నిజామ్ సాగర్

నిజామ్‌సాగర్ రిజర్వాయరు నిర్లక్ష్యం చేయడంవల్ల గత సంవత్సరం ఒక్క ఎకరానికేవలం చెరువుపై లభించే ఆదాయంలోనే ప్రభుత్వానికి ఆరు కోటు రాకుండా పోయింది. అందుకే మొన్న నేను అక్కడికి వెళ్ళినప్పుడు మూడు కోట్ల ఖర్చుతో మరమ్మతులను తత్తిరువులు ఇదానము. కనీసం వున్ని లయకట్టు నిలవుకుంటే రైతుకు లాభం, ఉత్పత్తి పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆదనపు రాబడి వుంటుంది

వంశధార ప్రాజెక్టు

అయిదవ ప్రణాళిక కాలంలోనైనా వంశధార ప్రాజెక్టు నిర్మాణం జరిపితే. ఎంతో భూమి సాగులోకి వస్తు. రైతులు పదిహేను సంవత్సరాలుగా కంటున్న కలలు పండుతాయి

గోదావరి బ్యారేజ్

గోదావరిబ్యారేజ్ పని కూడా చురుకుగానే కొనసాగించాలని అనుకున్నాం. ఇప్పటికి ఈ కార్యక్రమంపై అయిదు కోట్ల రూపాయల ఖర్చు జరిగింది. అంచనా 27 కోట్లు కావాలని. ఇది పూర్తి అయ్యేవరకు 30 కోట్ల రూపాయలు ఖర్చు అయినా ఆశ్చర్య పడనవసరం లేదు ఏది ఏమైనా ఎంత శీఘ్రంగానే జరుగుతుంది.

బొగ్గు గనులు

కొత్తగూడెం బొగ్గుగనుల విస్తరణ పెద్దఎత్తున జరగబోతున్నది. ఇప్పుడు వెలికితీసే 50 లక్షల టన్నులకాక. అదనంగా మరొక 120 లక్షల టన్నుల బొగ్గు పొరీనా ఉత్పత్తి చేసేందుకు కేంద్రం 60 కోట్ల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించింది.

దీనివల్ల 50 వేల మందికి అయిదేండ్లలో ఉద్యోగావకాశం లభిస్తుంది

హరిజనుల ఇండ్ల స్థలాల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయి గిరిపై దూరిమితి శాసనం అమలు జరిగితేనే స్థలాలు ఉచితంగా పొందుకుతాయి అనుకుంటే. డబ్బో ఎవరి పొలం వుంటుంది? అందుకని ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టి. ఈ మూడు, నాలుగేండ్లలో పెద్దఎత్తున హరిజనులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలనుకుంటున్నాము.

హరిజనులపై అత్యాచారాలు సహించేది లేదు వారి హక్కులు పరిశీలించి వారి శ్రేయస్సుకు తలపెట్టిన పథకాల సక్రమ అమలు పర్యవేక్షించేందుకు పరామర్శ ముఖ్యమంత్రి అధ్యక్షుడిగా కిందనే ఒక ప్రభుత్వ విభాగం ఏర్పాటు చేయబోతున్నాము.

సమ్మె విరమణ షరతులు ధిక్కారార్థ తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 25— ప్రభుత్వంతో చర్చలకు సమ్మె విరమణముందు మరుగా సూచిస్తే అటి ప్రతిపాదనను అంగీకరించజాలమని రైల్వే జాయింట్ కౌన్సిల్ సమ్మెకు సమర్థన చేసింది.

ప్రాంతీయ అభివృద్ధి మండలుల చైర్మన్‌లకు మంత్రుల ప్రతిపత్తి

శాసనసభలో బిల్లుకు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు. జనవరి 25 — మూడు ప్రాంతాల పరిధిలో అభివృద్ధిబోర్డుల చైర్మన్‌లకు మంత్రుల ప్రతిపత్తి, హోదా, వేతనాలు కల్పించేందుకు అనుగుణంగా "ఆంధ్రప్రదేశ్ బిల్లుల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు 1974 ను నేడు శాసనసభ ఆమోదించింది.

రాష్ట్ర మంత్రులు శాసనసభ స్పీకర్, శాసనమండలి అధ్యక్షులకు ప్రయాణ భత్యం నెలకు 400 రూపాయల నుంచి 750 రూపాయల వరకు డిప్యూటీ స్పీకర్, ఉపాధ్యక్షులు చీఫ్‌విప్, శాసనమండలిలో ప్రభుత్వ విప్‌కు 250 నుంచి 400 రూపాయల వరకు ప్రయాణభత్యం పెంచడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

పెట్రోలు ధర లీటర్‌కు ఒక రూపాయి పున్నప్పుడు భత్యం 400 రూపాయలవరకు వుండేది. పెట్రోలు ధరలు పెరిగిన దృష్ట్యా 750 రూపాయలవరకు పెంచవలసి వచ్చిందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

మంత్రులు ప్రజలదగ్గరికి తరచుగా పోయేందుకు ఈ భత్యం పెంచడంలో సంబంధ కనిపిస్తున్నదని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మొదలైన కొందరు ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులు బిల్లును సమర్థించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ బిల్లును సమర్థిస్తూ. శాసనసభ్యులకు ప్రయాణ సౌకర్యాలు పెంచాలని కోరారు

శ్రీమతి ఊర్మిళాదేవి పెట్రోల్ ధరలు తగ్గేవరకు మంత్రులు వర్యటనలు తగ్గించుకోవాలన్నారు

శ్రీ చామేదరరావు బిల్లును వ్యతిరేకించగా. శ్రీ చీకటి పరశురామ నాయుడు, శ్రీ రజబ్ అలీ. కాంగ్రెస్ సభ్యులు విజయభాస్కర్. వి. పాలవెల్లి. ఏ. వి. రమణ. కాజ రామనాథం, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ డి. వెంకటేశం. టి. రామచంద్రరావు (తెలుగు పి.ఎఫ్.) సమర్థించారు.

ఈ నెల 28వ తేదీన "నిరసనదినం"

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఉద్యోగుల నిరయం

హైదరాబాద్. జనవరి 25— కేంద్ర ప్రభుత్వం అసమర్థమైన విధంగా తమకు "ఎ" టైపు క్వార్టర్లు నిర్మించలేకపోయిందని భారత ఎరువుల సంస్థ రామగుండం డివిజన్‌కు చెందిన ఉద్యోగులు ఈ నెల 28వ తేదీన నిరసన దినం జరుపుతారు ఈ విషయాన్ని ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎ. రామారావు నేడు తెలియజేశారు.

స్థానిక అధికారులు సిబ్బందికి తక్కువ తరగతి ఇళ్ళు నిర్మించాలని నిర్ణయించారని ఆయన విమర్శించారు ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం. రసాయనాల శాఖ మంత్రికి యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె ఎం. థాస్ తెలియజేశారు

చక్కెర ఫ్యాక్టరీల లాభాలలో రైతులకు వాటా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25—చెరకు ఉత్పత్తిదారులకు ఎంతదూర ఫ్యాక్టరీల యజమానులు తమ లాభాలలో వాటాను ఇచ్చేలా ఇచ్చితీరాలన్న చట్టపరమైన బాధ్యత ఏదీ లేదని నేడు శాసనసభలో ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి చెప్పారు.

అయితే. రాష్ట్రంలో రెండు తప్ప, మిగిలిన అన్ని ఫ్యాక్టరీలు తమ లాభాలలో కొంత చెరకు ఉత్పత్తిదారులకు చెల్లించాయని ఆయన శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆ విధంగా చెల్లించినవి తుల్లవల్లి సుగర్స్, దక్కన్ సుగర్స్ (పామర్రుకోట) అని ఆయన వివరించారు.

ఈ రెండు ఫ్యాక్టరీలు చట్ట ప్రకారం 14 రోజులలోగా చెరకు ధర కూడా ఇవ్వడంలేదని శ్రీ వంకా సత్యనారాయణ ఫిర్యాదు చేయగా. ఈ రెండు ఫ్యాక్టరీల మీద జిల్లా కలెక్టర్లు భూమిశిస్తు వసూలు చట్టంక్రింద చర్యలు ప్రారంభించినట్టు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

నిక్సన్‌పై అభిశంసన అవకాశాల పరిశీలన

ప్రతినిధుల సభ న్యాయ సంఘం నిర్ణయం

వాషింగ్టన్. జనవరి 25—ప్రెసిడెంటు నిక్సన్‌పై అభిశంసన చర్యకు గల అవకాశాల పరిశీలన కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రజా ప్రతినిధుల సభ న్యాయ సంఘం సీనియర్ సభ్యులు విన్న అంగీకరించారు.

అధికార పరిధులకోసం ఉత్తర్వులిచ్చే అధికారాన్ని న్యాయసంఘానికి మంజూరుచేయాలని ప్రతినిధుల సభను కోరడానికి వీరు ఒకప్రహస్య సమావేశంలో అంగీకరించారు.

వైట్ హౌస్‌నుంచి తొలగించదగినంతటినేరాలు నిక్సన్ చేశారా అన్న విషయం నిర్ణయించే అధికారాన్ని ధృవీకరించవలసిందిగా కూడా కోరాలని నిర్ణయించారు.

టూరిస్టు కేంద్రంగా కొండపల్లి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. జనవరి 25— కృష్ణా జిల్లాలోని కొండపల్లిని రెండు లక్షల రూపాయల వ్యయంతో విలాస యాత్రా కేంద్రంగా అభివృద్ధిపరచనున్నట్టు టూరిజం మంత్రి డాక్టర్ దేవానందరావు నేడు శాసనసభలో శ్రీ ఎ. భాస్కరరావు ప్రశ్నకు జవాబుగాచెప్పారు.

గోల్కొండ కోటను కూడా టూరిస్టు సెంటర్‌గా అభివృద్ధి చేస్తున్నట్టు అయన శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు

వచ్చే ఏడాదిలో కేంద్ర విశ్వవిద్యాలయం

హైదరాబాద్‌లో ప్రారంభం కాగలదని ముఖ్యమంత్ర

ఇండియన్ రిపబ్లిక్ ఎదుర్కొంటున్న కొన్ని క్లిష్టమైన సమస్యలు

ఇండియా రిపబ్లిక్ అయి 24 సంవత్సరాలు నిండాయి.

బ్రిటిష్‌వారి హయాంలో ధరలు కంట్రోలులో వున్నమాట నిజమే. కాని, నేడు ధరలు ఆ కాలాన్ని అంటుతున్నాయి రూపాయి విలువ బాగా తగ్గిపోయింది. 1960 లో నూరుపాయింట్ల విలువవున్ని రూపాయి ఇప్పుడు 30 పాయింట్లకు పడిపోయింది.

అయితే, విద్యాధివృద్ధిమాత్రం జరిగింది. 1941 లో జననాల రేటు 39.9 వుంటే, మరణాల రేటు వెయ్యికి 27.4 వుంది. 1966–70 లో జననాల రేటు 39.9 వుంటే మరణాలరేటు 14.0 వుంది

మన దేశంలో రైలు ఇంజన్‌లను, విమానాలను, మ్యూజియం టోషధాలను, మోటారు బండ్లను మనమే తయారుచేసుకోంటున్నాము

కొన్ని పాశ్చాత్య సంపన్న దేశాలు సాధించినంతగా మనం అభివృద్ధి సాధించలేక పోయినప్పటికీ అగ్నేయాసియాలోని అనేక వర్ధమాన దేశాల కంటె మనం అభివృద్ధిని బాగానే సాధించాము చైనా సాధించిన అభివృద్ధికి సంబంధించిన అంకెలు లభించడం లేదుకాని జపాన్ అభివృద్ధి రేటు మాత్రం అద్భుతమైనది అయితే హిరోషిమా, నాగసాకీలపై యాటంబాంబుల తరువాత అమెరికా జపాన్‌కు అందరు ప్రాయశ్చిత్తంగా ఆదేశానికి విపరీతంగా సహకారజేసిన విధులవల్ల ఈ అభివృద్ధి సాధ్యమైనది.

కిందటి సంవత్సరంనుంచి మనకు అన్ని కొరతలే కొరతు. ఉక్కు, సిమెంటు, పెట్రోలు ఆహారధాన్యాలు...మన ప్రణాళిక నిర్మాతలు కాము సాధించదలచుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాడు. మన దేశపు ఆర్థిక వ్యవస్థ పరిపోగలదో, లేదోనని ప్రజలు ఆశాభంగం పొందసాగారు. కారిదృష్టిలో దాని అర్థం ఏమైనప్పటికి, కొందరు "పరిమిత నియంతృత్వం"గురించి మాట్లాడసాగారు.

ఇండియాలో ప్రజాస్వామ్యం మనగలదా? అని పాశ్చాత్య దేశాలలోనివారు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు నా జవాబు బ్రిటన్, అమెరికాలలోని ప్రజాస్వామ్యం దూపంలో కాకపోయినా, భారతదేశంలో ప్రజాస్వామ్యమని తీరుతుందని.

ప్రజాస్వామ్యం రెండు రకాలు: సిద్ధాంత రీత్యా ప్రజాస్వామ్యం ఒకటి, ఆచరణతో ప్రజాస్వామ్యం ఒకటి ప్రజలు స్వయంగా పాల్గొనేదే నిజమైన ప్రజాస్వామ్యం. ప్రజలు కింద ఎవరో పడితే, ఆ మంత్రి వెంటనే రాజీనామా చేస్తాడు. ఇండియాలో అయితే అలాంటి పరిస్థితులలో ఎందరు మంత్రులు రాజీనామా చేస్తారు?

మనం మంచి నాయకుని కోరతాము. ఆ నాయకునికి అంతా అప్పగించివేసి, ఇక దేన్ని గురించి మనం పట్టించుకోము.

మనకు ఎవరెస్టుని చర్చలంటే చాలా యిష్టం. అందువల్లనే భగవద్గీతపై కాని, రామాయణ, మహాభారతాలపై కాని గోష్ఠి జరుగుతుంటే మనం చేలాగా అక్కడి గుమికూడుతాము. ఎముకలు కొరికే చలి అయినా, తెల్లవార్లు మైదానంలో అయినా పుండి. ఆ గోష్ఠిని వింటాము. అందువల్లనే మనకు పార్లమెంట్లో ప్రజాస్వామ్యం మంచే ఆసక్తి కలిగివుంటుంది. పార్లమెంటులో జరిగే చర్చలంటే అందువల్లనే మనకు అంతగా ఆసక్తి

ధరలను తగ్గించవలసిందిగా కోరుతూ ఢిల్లీ పార్లమెంటు ముంగిటకు మూడు లక్షల మంది ప్రజలను తీసుకువెళ్ళడం ఒక రాజకీయ పార్టీకి సాధ్యమౌతుంది. కాని, వృద్ధాప్య భృతి, నిరుద్యోగం, ఇన్సూరెన్సు, జాతీయం చేయబడిన ఆరోగ్యపథకం, పిల్లలకు ఉచితవిద్య మొదలైనవాటిని అడగడానికి రాజకీయ పార్టీ లన్నీ ఏకమై 50 వేల మంది ప్రజలను సమీకరించడం వాటికి సాధ్యంకాదు.

బ్రిటన్‌లో ఇలాంటి విషయాలపై ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంవల్ల పార్లమెంటు ప్రభుత్వం కొన్ని సామాజిక భద్రతా శాసనాలను చేయడానికి వీలయింది.

కొంతకాలంవరకు భారత దేశంలో సైద్ధాంతిక ప్రజాస్వామ్యమే అమలులో వుంటుంది. ఎందువల్లనంటే, మన దేశంలో అనేక భాషలు వున్నాయి; అనేక మతాలు వున్నాయి. వీరందరిని ఒకే త్రాటిపై నడపడానికి ఒక ప్రజానాయకుడు అవసరం.

శ్రీ
ఏ. డి. మణి

శత్రు సమస్యలవల్ల సంపూర్ణమైన అసక్తి చూపాలి. కాని, నేడు ఇండియాలో వున్ని ప్రజాస్వామ్యం అలాంటిది కాదు.

ఎందువల్లనంటే, ఓ రుపై ఒక ప్రమాదం జరిగితే, ఆ పడిపోయిన మనిషిని అందరు విచిత్రంగా చూస్తారు. కాని, ఒకడిని అనుసరించి తీసుకువెళ్ళాలని తొందరపడే వాడు చాలా తక్కువమంది. ఒక జాతిగా మానవప్రభావం అలాంటిదే. ప్రజా జీవితంలో మహాత్మా గాంధి విస్తరించిన ప్రమాణాలను మనం చాలా దూరంగా వున్నాము. "మతిమరపు" వల్ల అధ్యాయం పన్నును కూడా చెల్లించని మంత్రులను మనం క్షమించగలము.

ప్రజలే కనుక చురుకుగా వున్నట్లయితే, ఇలాంటివి జరగవు. బ్రిటన్‌లో ఒక జూనియర్ మంత్రి కారును లైసెన్సు లేని అతని బంధువుల తుర్రవాడు నడపగా, ఆ కారు

ధరలను తగ్గించవలసిందిగా కోరుతూ ఢిల్లీ పార్లమెంటు ముంగిటకు మూడు లక్షల మంది ప్రజలను తీసుకువెళ్ళడం ఒక రాజకీయ పార్టీకి సాధ్యమౌతుంది. కాని, వృద్ధాప్య భృతి, నిరుద్యోగం, ఇన్సూరెన్సు, జాతీయం చేయబడిన ఆరోగ్యపథకం, పిల్లలకు ఉచితవిద్య మొదలైనవాటిని అడగడానికి రాజకీయ పార్టీ లన్నీ ఏకమై 50 వేల మంది ప్రజలను సమీకరించడం వాటికి సాధ్యంకాదు.

బ్రిటన్‌లో ఇలాంటి విషయాలపై ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంవల్ల పార్లమెంటు ప్రభుత్వం కొన్ని సామాజిక భద్రతా శాసనాలను చేయడానికి వీలయింది.

కొంతకాలంవరకు భారత దేశంలో సైద్ధాంతిక ప్రజాస్వామ్యమే అమలులో వుంటుంది. ఎందువల్లనంటే, మన దేశంలో అనేక భాషలు వున్నాయి; అనేక మతాలు వున్నాయి. వీరందరిని ఒకే త్రాటిపై నడపడానికి ఒక ప్రజానాయకుడు అవసరం.

"స్వాతంత్ర్య యోధులు"

—కె. కాయికుమారి

రాష్ట్ర పురావస్తు శాఖ సాధించిన ప్రగతి

పురావస్తు శాస్త్రవేత్త అంటే భూమిని త్రవ్వి పరిశోధించేవాడు. గతాన్ని త్రవ్వేవాడు. అయితే. అతడి పనిలో అది మొదటిభాగం మాత్రమే. అంతమాత్రాన అతడి పని పూర్తికాదు. కాగా, కాసు త్రవ్వి వెలికి తీసుకువచ్చే వస్తువులను శాస్త్రీయంగా వివరించగల పాండిత్యం అతడికి అవసరం. ఇందుకు అతడికి విస్తృతమైన జ్ఞానం కావాలి. విమర్శనాత్మక శక్తి కావాలి. వ్యక్తిగతమైన భావనాపటిమ కావాలి. అప్పుడే అతడు అగ్రశ్రేణి పురావస్తుతత్వవేత్త కాగలడు.

మహమ్మద్ అబ్దుల్‌వహీద్‌ఖాన్ విస్పందేహంగా అలాంటివారిలో ఒకరు. మనరాష్ట్ర ప్రభుత్వం ఆయనను పురావస్తుశాఖ మ్యూజియం డైరెక్టరుగా నియమించి పన్నటినుంచి ఆ శాఖలో కొత్తకళ కనిపిస్తున్నది: కొత్త పుత్సాహం కానవస్తున్నది. అది ఇప్పుడు భారత దేశంలోని ఇతర ప్రాంతాలవారికే కాక, ఇతరదేశాల దృష్టినికూడా ఆకర్షిస్తున్నది.

సమర్థమైన ఆయన నాయకత్వంలో ఆ శాఖ రాజమండ్రిలోని ఆంధ్రేతిహాస పరిశోధక మండలి. కాకినాడలోని ఆంధ్ర పారమ్పర్య పరిషత్తు వంటి సంస్థలను స్థాపించేసుకోవడంవంటి కొత్త దాయకత్వను కూడా నిర్వహిస్తున్నది ఈ శాఖవిషయంలో—వాటిని స్వాధీనంచేసుకుని వుండకపోతే, ఈ రెండు సంస్థలు తగు దుస్థితినుంచి కోలుకుని వుండేవి కావు.

డాక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యం ప్రధాన సంపాదకుడుగాను, వహీద్‌ఖాన్ సహాయ సంపాదకుడుగాను ఆంధ్ర చారిత్రక పరిశోధనమండలికి చెందిన పత్రిక విషయమై నిర్వయంలోను, ఎడిటింగ్‌లోను, రెఫరీలు చేసిన అభివృద్ధి కూపిస్తున్నది.

1971–72 కు చెందిన సంయుక్త సంపుటం (వెల 14 రూపాయలు). 1972–1973 సంపుటాలకి అందిన మొదటి సంపుటం ఇటీవలనే వెలువడింది. మొదటి దానిలో "ప్రి హిస్టారిక్" అన్న పేరుతో డాక్టర్ ఎస్. వెంకటరమణయ్య వ్రాసిన సుదీర్ఘమైన వ్యాసం వున్నది. ఇది చిన్న వ్యాసాలలో ఆర్. సేన్ గుప్తా వ్రాసిన "సీన్స్ ఫ్రమ్ ఎ. రామాయణ అన్ టు సెలాకోటాస్ ఆఫ్ ప్రీ–క్రిస్టియన్ ఎరా", పి. శె. బెహూ వ్రాసిన "ఎ స్టడీ ఆఫ్ రెలిజియస్ ఆఫ్ ది ఫారిన్‌మాన్స్ ఆఫ్ ఏన్షియంట్ ఇండియా" అన్నవి చాలా ఆసక్తికరంగా వున్నాయి.

1972–73 సంపుటంలోని మొదటి భాగం శ్రీ ఎస్. ఆర్. రావు రచించిన "ది ఇండస్ సీఫుల్ బిగిన్ టు స్పీక్" అన్న వ్యాసం. అయితే, వారు నిజంగా మాట్లాడుతున్నారా అని మనకు అనుమానం కలుగుతుంది. సింధులోయలో ప్రాచీన నాగరికతను గురించి తరిగే కొన్ని అవశేషాలు లభించినవి. వాటిపైగల లిపిని తెలుసుకొనడంలో కొంత పరకు కృతకృత్యులైనా, దాన్ని అయన పూర్తిగా తెలుసుకోగలిగారని భావించడం తొందరపాటే కాగలదు. హరప్పాలో లభించిన లిపి ఇండో–ఆర్యన్ భాషల కుటుంబానికి చెందినదన్న ఆయన అభిప్రాయాన్ని పరిపూర్ణ విశ్వసనీయమైన సాక్ష్యాధారాలు లభిస్తే తప్ప అంగీకరించడానికి వీలు లేదు.

ఈ శాఖ ఇటీవల వెలువరించిన ప్రచురణలలో డాక్టర్ ఎస్. రామేశన్ రచించిన "సర్జీస్ ఇన్ మెడికల్ దక్కన్ హిస్టరీ" (వెల 26 రూపాయలు). దీని పరిశీలనగా ఆయనకు పూనా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. మధ్యయుగాలకు చెందిన దక్కన్ చరిత్రపై కొత్త విషయాలను వెలుగులోకి తీసుకురావడానికి ఆయన ప్రయత్నించాడు.

పృతిరీత్యా కాసు చరిత్రకారుడను కానని డాక్టర్ ఎస్. రమేశన్ స్వయంగా చెప్పుకున్నప్పటికి, కాసనాల విషయంలో ఆయనకుగల అసక్తివల్ల మన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి ఆయన కొంత పరకు దోహదంచేస్తున్నాడు.

ఎల్లవుల కాలంనాటి తామ్రపలకం, ఒక తవ కులోత్తుంగచోళనివాటి తామ్ర పలకాలపై ఆయన థీసిస్ ఆధారపడింది. వీటిని పరిగా పరిశీలించడం ద్వారా ఇంతవరకు చరిత్ర సరైనవని భావిస్తున్న కొన్ని అంశాలను ఆయన సరిదిద్దారు.

ఆయన కృషిని శ్రీ వహీద్ ఖాన్ ఈ కింది విధంగా గుర్తించారు.

"డాక్టర్ రమేశన్ ఈ తామ్రపలకాలపై చేసిన పరిశోధనవల్ల కొన్ని ముఖ్యాంశాలపై సమాచారం లభించింది. రెండవ నందివర్మ పరమేశ్వరవర్మ కుమారుడని స్పష్టంచేయడం ద్వారా అంతకుపూర్వం వున్న వివాదాన్ని పల్లవులనాటి తామ్రపలకం ద్వారా ఆయన పరిష్కరించారు.

"పోతే, పహాళవిపురంలోని దేవాలయాలను ఎవరు నిర్మించారనే విషయంలో వివాదాన్ని ఆయన తొలగించారు. వీటిని ఇంతవరకు అనుకుంటున్నట్టు రాజసింహుడుకాక, ఒకటవ నరసింహవర్మ నిర్మించాడని ఈయన నిరూపిస్తున్నారు.

"అలాగే ఒకటవ కులోత్తుంగ చోళుని కుమారుడు వీరాంతకుడు జారీచేసిన తామ్రపలకంకూడా చాలా ముఖ్యమైనది. దీనివల్ల చోళ సింహాసనానికి వీరాంతకుని వారసునిగా నియమించడంవంటి ఇదివరకు తెలియని విషయాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. అంతేకాక, ఇప్పుడు వాడుకలోవున్న కొన్ని అభిప్రాయాలను గురించికూడా ప్రతిభావంతుడైన ఈ గ్రంథకర్త సమగ్రంగా చర్చించారు. దీన్ని చరిత్రకారులు గమనించగలరని ఆశిస్తున్నాను.

మిగిలిన రెండు ప్రచురణలు 'ది స్కూల్ బుక్ ఆఫ్ ది కాకతీయాస్' (వెల 20 రూపాయలు). "ది ఆర్ట్ ఆఫ్ లేపాక్షి" (వెల 10 రూపాయలు). ఈ రెండింటి రచయిత డాక్టర్ ఎస్. గోపాలకృష్ణమూర్తి శిక్షణ రీత్యా అయన శాస్త్రవేత్త; వృత్తి రీత్యా విద్యావేత్త. సాహిత్య విమర్శ కళాచరిత్ర ఆయన అభిరుచులు.

కాకాగా వెలువడిన ప్రచురణలలో చివరి రెండు తెలుగు పుస్తకాలు. అవి–కృష్ణదేవరాయలు (15 రూపాయలు), పి జయ నగర చరిత్ర పార్ట్–1 (వెల ఎన్నైదున్నర రూపాయలు) ఈ రెండింటి రచయిత డాక్టర్ ఎస్. వెంకటరమణయ్య. అయన వ్రాసిన ఈ రెండు పుస్తకాలవల్ల విజయనగర సామ్రాజ్య చరిత్రపై అయన సాధికార చరిత్ర కారుడని పరోక్షసాక్షిరూపితమైనది

ఒక్కమాటలో—వహీద్‌ఖాన్ ఎత్యవేక్షణలో రాష్ట్ర పురావస్తు శాఖవారు ప్రచురిస్తున్న పుస్తకాల సంఖ్య పెద్దది. వాటి విలువ కూడా ఉన్నతమైనది. ఈ ఉత్తమ కృషి ఫలితంగా కొంత డాక్టర్ రమేశన్‌కు చెందాలి. అయన ఏ ఉద్యోగంలో వున్నా, రాష్ట్ర పురావస్తుశాఖ పనిలో మంచి ఆసక్తి చూపిస్తూవుంటాడు.

ఆలోచన రేకెత్తించే గ్రంథాలు

రీసర్చెట్ పేపర్ బ్యాక్స్‌కు చెందిన మొదటి వరస పుస్తకాలు ఎనిమిదింటిని సమీక్షించేలోగానే రెండవ, మూడవ వరసలు కూడా మా కార్యాలయం చేరాయి. ఇవి ఎంత క్రమబద్ధంగా ప్రచురించబడుతున్నాయి! వీటి ముద్రణ ఎంత ముద్దుగా వుంది! కడు పుస్తకాలలో భారతదేశంలో, బహుశా మొత్తం ఆగ్నేయాసియాలోనే హిందీ పాకెట్ బుక్స్ (జి. టి. రోడు, ఢిల్లీ–110032) వారు కొత్త రికార్డును నెలకొల్పుతున్నట్టు కనిపిస్తున్నది.

మాకు పంపబడిన 24 పుస్తకాలలోను మూడింటిని మాకు చెప్పకుండానే ఎవరో తీసుకుపోయారు. ఈ విధంగా చెప్పకుండానే వాటిని తీసుకుపోవడాన్ని బట్టి ఓరియెంట్ పేపర్ బ్యాక్స్ ప్రజాదరణను అర్థంచేసుకోవచ్చు. మిగిలిన 21 పుస్తకాలను విడివిడిగా సమీక్షించడమంటే చాలా ఆలస్యం కాగలదు. తుదిగా కొత్త పుస్తకాలు రావచ్చు. అందువల్ల, మా వద్ద ఇప్పటివున్న పుస్తకాల సంఖ్య మరింత అధికం కావచ్చు. అంతేకాక, మా వద్ద వున్న పుస్తకాలలో మరి కొన్ని కూడా మాయమైపోవచ్చు. కాగా, కాకాగా చేరుకుడిన పుస్తకాల వైవిధ్యం, నాణ్యం మొదలైనవాటిని గురించి స్థూలంగా సమీక్షిందడమే సమంజసమని భావిస్తున్నాము.

మా ముందువున్న 21 పుస్తకాలలో పదినవలలు. వీటిలో తిరిగి డి–బి. మోహన్ రచించిన "ఫేస్ టెల్ టు దిగార్డ్స్" అన్న పుస్తకం (వెల మూడు రూపాయలు) కె. సి పాణిగ్రాహి వ్రాసిన "ఎకౌంట్ అన్ డివైటెడ్" (వెల మూడున్నర రూపాయలు) అన్నవి అనువాదాలు. మొదటిది మరాఠీనుంచిరాగా, రెండవది ఒరియానుంచి అనువాదం. వీటిని ఇతర భాషలనుంచి ప్రచురించడం ద్వారా ఓరియెంట్ పేపర్ బ్యాక్స్‌వారు అధునిక భారతీయ సాహిత్యానికి ఎనలేని సేవ చేస్తున్నారు.

మిగిలిన ఎనిమిది నవలలు: ఆర్. కె నారాయణ్ రచించిన "ది డార్క్‌రూమ్" (వెల నాలుగు రూపాయలు), కొంతా రామారావు వ్రాసిన "ది ఎక్స్‌వంచర్" (వెల ఆరు రూపాయలు); థామస్ హార్డ్ విరచితమైన "మ్యెయిర్ ఫీనెస్" (వెల నాలుగు రూపాయలు), దిలీప్ హీరో వ్రాసిన 'ఏ ఫ్రంయాగుర్ ఫ్యూ' (వెల ఆరుదు రూపాయలు), పర్సీస్ బ్రిగ్ వ్రాసిన "ది విన్నర్స్" (వెల నాలుగు రూపాయలు). రెజినాల్ అండ్ జిమిలా మూసే రచించిన "ది ఇమ్‌గ్రంట్స్" (వెల నాలుగు రూపాయలు). ఇ. ఎం. మంగళరాయ్ రచించిన "లాస్ట్ ట్రా మర్డర్స్)" (వెల అయిదు రూపాయలు), అమీర్ అలీ రచించిన "ఎనైన్ ఇన్ కాశ్మీర్" (వెల నాలుగు రూపాయలు)

ఇవన్నీకూడా చాలా బాగున్నాయి వీటిలో సగంకంటె ఎక్కువ పుస్తకాలు జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలు పొందాయి.

సమర్థమైన గ్రంథ ప్రచురణ కష్టతరమైన ప్రాచీన సారస్వతాన్ని వదలివేయకూడదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే కాబోలు ఓరియెంట్ పేపర్ బ్యాక్స్ వారు ప్రాచీన గ్రంథం సంతరవంత్రాన్ని కూడా ప్రచురించారు. (వెల నాలుగు రూపాయలు). ఫ్రాంక్లిన్ ఎడ్గర్టన్ దాన్ని చక్కగా ఇంగ్లీషులోకి అనువదించాడు.

కాల్పనిక సాహిత్యం తరువాత ప్రజలు విశేషంగా ఆకర్షించే సాహితీ శాఖ జీవిత చరిత్ర. నిజానికి వాస్తవ జీవిత కథ అయినందువల్ల జీవిత చరిత్రకారి. ఆత్మకథకాని కాల్పనిక సాహిత్యంకంటె ఆకర్షణీయంగా వుంటాయి.

ఈ విషయాన్ని దృష్టిగ్రహించినందువల్ల కాబోలు, ఓరియెంట్ పేపర్ బ్యాక్స్ వారు గ్రాహక్ టాండన్ వ్రాసిన "వంశాలీ వెంబలి" (వెల ఆరు రూపాయలు). టి. వి. కున్నికృష్ణన్ రచించిన "దవాన్ అండ్ ది ట్రబుల్ డ్ర్ కేడ్" (వెల అయిదు రూపాయలు). అర్థి పేరిరా వ్రాసిన "దేవన్ ఫేమ్ అండ్ ఫార్చ్యూన్" (వెల నాలుగు రూపాయలు) ప్రచురించారు. ఈ మూడింటిలో టాండన్ ఆత్మకథ బాలా బాగున్నది మూడు సంపుటాలుగా వున్న ఇది మొదటిది కాగా, రెండవది "బట్ సైడ్ వంశాలీ". ఈ గ్రంథం మాటుగా లేకపోయినా, పాండిత్య ప్రదర్శన ఇందులో లేదు.

దవాన్ జీవిత చరిత్రను కున్నికృష్ణన్ వ్రాశాడు.ఇదికూడా ఒకవిధంగా "ఆత్మకథ" వలె వున్నది. ఎందువల్లనంటే, దవాన్‌తో ఇంటర్వ్యూలరూపంలో ఇది వ్రాయబడింది. అందువల్ల, ఇందులో దవాన్ తనసుగురించి తాను చెప్పుకొనడానికి అవకాశం కలిగింది. ఈ పుస్తకాన్ని శ్రద్ధవడమంటే 1960–70 సంవత్సరాల మధ్యకాలంలో మన దేశంలో జరిగిన క్లిష్టమైన సంఘటనలను గురించి, ఆ కాలంలో దవాన్ నిర్వహించిన పాత్ర గురించి తెలుసుకొనడమే.

వీటిలో మూడవ గ్రంథం జీవిత చరిత్రల సంకలనం. దీనిలో 23 మంది ప్రముఖుల జీవిత చరిత్ర లున్నాయి, వీరిలో భారతీయులు విదేశీయులు కూడా వున్నారు. అయితే. గాంధీజీ, ఎడ్గార్ వాలెస్, కెనెడీ, బాబ్ రిప్లేవంటి పరస్పర విరుద్ధమైన వ్యక్తుల జీవిత చరిత్రలను ప్రక్కప్రక్కన చేర్చడం ఉచితంగా లేదు. శైలి కూడా ఏమంత బాగా లేదు.

పత్రికలలో పెద్ద డుమారం రేపిన

(మిగతా 4వ పేజీలో)

సెక్సు హాస్పటల్
దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!
డా. A. పూర్ణచంద్రరావు
(M.B.B.S.(Gold Medal) N.D.F.(FURSELLON) F.A.M.P
కరకపాడు మ్యుజియం ఆఫ్ విజయవాడ (A.P.)
ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

ఆఫీస్ ఆఫ్ ది ఎగిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి)
నేషనల్ హైవేస్ డివిజన్: ఒంగోలు
సేల్ నోటీసు

మెస్సర్స్ సిండికేట్ కన్‌స్ట్రక్షన్స్ బెంగుళూరు వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి శాశ్వతపెట్టిన దిగువ షెడ్యూల్‌లో తెలియజరచిన మెషినరీ–ప్రభుత్వముచే మెస్సర్స్ సిండికేట్ కన్‌స్ట్రక్షన్స్‌కు చెల్లించవలసిన అడ్వాన్సు సొమ్ము మరియు ఇతర రికవరీలు వసూలు చేసుకునేందుకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి (ఆర్&బి) నేషనల్ హైవేస్ డివిజన్, ఒంగోలు వారిచే బహిరంగ వేలములో అమ్మబడును బహిరంగ వేలము గుంటూరు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని ఎడపాడులో అమ్మకము యొక్క ఆర్డరర్స్ అన్ కండిషన్స్‌లోవున్ను చరతులు లోబడి 20-2-74 తేదీ ఉదయం గం. 11-00 లకు నిర్వహించబడును.

మెషినరీ ఎడ్లపాడులోవున్నది. సెక్షన్ ఆఫీసరు, (ఆర్&బి) నేషనల్ హైవేస్ సెక్షన్, ఎడ్లపాడు లేక అసిస్టెంటు ఇంజనీర్ (ఆర్&బి) నేషనల్ హైవేస్ సబ్ డివిజన్, చిలకలూరిపేటవారితో సంప్రతించినమీదట కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా నా చేత తెలియపరచిన వ్రదేశములో, పరిశీలించుకోవచ్చును.

సేల్ నోటీసు యొక్క చరతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్&బి) నేషనల్ హైవేస్ డివిజన్, ఒంగోలువారినుండి 8-2-74 తేదీనాటికి లేదా ఆ లోపుగా కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా స్వయంగా గాని లేదా పోస్టుద్వారాగాని పొందవచ్చును.

SI No DISCRIPTION OF MACHINERY
1) "Prabhat" Swivelling loader fitted with special executive type buckets (Non Standard).
2) Atlas copco Air Compressor of capacity 8.75/Kg/C M Type VT 4 PD (H. P) Non-spead 1750 R/M with all components and all drill Btts.
3) Maximix vibrating earth rammer, modal VR-2, Mark III, 9 compactor plate, mechanical type, operated by the Centrifugal clutch pulleys and a 7. 5 H. P. Indico diesel Engine, B/10 tons capacity, with throttle control and vaci able speed arrangement from the steering handle complete with towing handle and iron wheels.
4) "Sayoji" mobile primary crushing unit. consisting of apron feeder, spring mounted grizzy, 30x15 crusher and suitable prime mover along with belt conveyer duly mouted on sturdy axles and 12 Nos pneu-matic wheels with portable power unit perkins PS (1) engine.
The following equipment pertaining to crushing unit goes along with the crusher.
a) 'Prabhat' Vibrating screen type 10/20/111 with 2½, 3/8 and 8 mesh opening, driven by 5 H. P. Electric motor
b) Bucket elevators 40' each with chain links, buckets, idler wheels including reduction gear and motor etc, - Nos.
c) Marshall 'Magna' 750x150 mm granulator without screen and prime mover.
d) Marshall 'Magna' 750x150 mm granulator jaws.
e) 50 H P starter for G. E. C. Slippering motor.
